

6

తెలుగు

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ

తెలుగు

ఆరవ తరగతి

# తెలుగు

## అభ్యసన ఫలితాల సాధన
## మాదిరి పరీక్షాంశాలు

తరగతి - 6

తెలంగాణ ప్రభుత్వము

SCERT, TELANGANA

Downloaded from www.manabadi...

# తెలుగు

# 6వ తరగతి

# అభ్యసన ఫలితాల సాధన - మాదిరి పరీక్షాంశాలు

SCERT, TELANGANA

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ

Downloaded from www.tsupdate.in

# ముందుమాట

పాఠశాల విద్య పూర్తయ్యే సమయానికి విద్యార్థులందరూ నిర్దేశించిన అభ్యసన ఫలితాలను సాధించారని నిర్ధారించుకోవడం నాణ్యమైన విద్యను తెలుపుతుంది. నాణ్యమైన విద్యను సాధించుటకు వీలుగా ప్రభుత్వం వ్యూహాలు మరియు కార్యాచరణ ప్రణాళిక ద్వారా విద్యార్థుల తరగతి వారి, విషయ వారి అభ్యసన ఫలితాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవడం అభినందనీయం.

జాతీయస్థాయిలో మన స్థాయిని మెరుగుపరుచుకునేందుకు ప్రభావవంతమైన బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించవలసిఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని నిర్దేశించిన సామర్థ్యాలను మరియు అభ్యసన ఫలితాలను సాధించుటలో ఉపాధ్యాయులకు సహకరించేందుకు తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాలలో వివిధ సబ్జెక్టులకు చెందిన ప్రశ్నల నిధులను రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ రూపొందించింది. అభ్యసన ఫలితాలను ప్రత్యేకంగా ప్రస్తావించడం, వాటి ఆధారంగా రూపొందించిన మాదిరి ప్రశ్నల సహాయంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశించిన ఫలితాలు సాధించేలా వారి బోధనా వ్యూహాలను అవసరాలకనుగుణంగా సమన్వయం చేసుకోవాలి. ఈ విధానాలు ఉపాధ్యాయులకు ఉపయోగపడడంతోపాటు విద్యార్థుల అవసరాలను ప్రభావవంతంగా తీర్చడానికి అవసరమైన విధానాలను అవలంబించుటలో సాధికారతను కల్పిస్తాయి.

విద్యలో నిరంతర అభివృద్ధికి చూపే నిబద్ధతతను ఇలాంటి ప్రయత్నాలు నాణ్యమైన అభ్యసన వృద్ధితో పాటు విద్యార్థుల ఫలితాలను మెరుగుపరుస్తాయి.

విద్యాసంస్థలు మరియు క్షేత్రస్థాయి భాగస్వాములందరి అంకితభావంతో కూడిన సహకారంతో మంచిఫలితాలను చేరుకోవడం సాధ్యమవుతుంది. ఆశించిన ఫలితాలను సాధించడంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ప్రశ్నల నిధులను రూపొందించుటకు అవిశ్రాంతంగా కృషిచేసిన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ (ఎస్.సి.ఆర్.టి.) ఫాకల్టీ మరియు రూపకర్తలను నేను అభినందిస్తున్నాను.

రాష్ట్ర విద్యా స్థాయిని మెరుగుపరచడంలో దృఢసంకల్పంతో నిరంతర మార్గదర్శనం, సహకారాన్ని అందజేస్తున్న ముఖ్యకార్యదర్శి, విద్యాశాఖ, కమీషనర్, పాఠశాల విద్యాశాఖ మరియు రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్షాగార్లకు కృతజ్ఞతలు.

సంచాలకులు

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

# జాతీయ సాధన సర్వే – మార్గదర్శకాలు

విద్యార్థుల అభ్యసన స్థాయిలను అంచనా వేసేందుకు సామర్థ్యాధారిత మదింపును జాతీయస్థాయిలో 3,6 మరియు 9 తరగతులు చదువుతున్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ మరియు కేంద్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జాతీయ సాధన సర్వే నిర్వహించడం జరుగుతుంది. జాతీయ సాధన సర్వే (NAS) పాఠశాల/విద్యార్థి వ్యక్తిగత స్థాయిలను తెలియజేయదు.

జాతీయ సాధన సర్వే 3, 6 తరగతులకు సంబంధించి భాష, గణితం మరియు పరిసరాల విజ్ఞానంలో, 9వ తరగతికి సంబంధించి ఆధునిక భారతీయ భాష, గణితం, విజ్ఞాన శాస్త్రం మరియు సాంఘిక శాస్త్రాలలో నవంబర్‌లో నిర్వహించడం జరుగుతుంది. "జాతీయ సాధన సర్వే – వ్యూహాలు మరియు కార్యాచరణ ప్రణాళిక" అనేది అభ్యసన ఫలితాలు మరియు ప్రశ్నల సరళి పై అవగాహనా కార్యక్రమం. కావున విద్యార్థులు ఆయా తరగతుల మరియు సబ్జెక్టుల అభ్యసన స్థాయిలు సాధించేలా చూడాలి.

**ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు**

- ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం విద్యార్థులు సబ్జెక్టు మరియు తరగతి వారి అభ్యసన ఫలితాలను సాధించడం అని గుర్తించాలి.
- ప్రతి యూనిట్ కు సంబంధించిన అభ్యసన ఫలితాలను గుర్తించాలి.
- అభ్యసన ఫలితాలను సాధించేలా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి. విద్యార్థులు తరగతిగది ప్రక్రియలో ప్రశ్నించేలా, కృత్యాలు నిర్వహించేలా, ప్రతిస్పందించేలా అభ్యసన ప్రక్రియలో పూర్తిస్థాయిలో పాల్గొనేలా చూడాలి.
- బోధనలో పరస్పర ప్రతిచర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
- తరగతిగది పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా వ్యూహాలను రూపొందించుకోవాలి.
- రెగ్యులర్ పీరియడ్‌లో బోధించిన పాఠ్యాంశాలకు చెందిన అభ్యసన ఫలితాలపై మరియు ప్రత్యేక పీరియడ్‌లో ఏదైనా ఒక అభ్యసన ఫలితంపై దృష్టి పెట్టాలి.
- అభ్యసన ఫలితాలకు సంబంధించిన ప్రశ్నల సరళిని గుర్తించి వాటికి అనుగుణంగా విద్యార్థులు సాధన చేసేలా చూడాలి.
- మాదిరి పరీక్షల నిర్వహణ అనంతరం విద్యార్థులతో ఉపాధ్యాయులు జవాబులను గురించి చర్చించాలి. తరగతి గదిలో చర్చించిన అభ్యసన ఫలితాల వివరాలకు సంబంధించిన రికార్డులను నిర్వహించాలి.

**ప్రధానోపాధ్యాయులకు మార్గదర్శకాలు**

- పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని అమలు పరచాలి.
- ప్రతిరోజు కనీసం ఒక ప్రత్యేక పీరియడ్‌ను కేటాయించి ఆ ప్రత్యేక పీరియడ్‌లో ఒక సబ్జెక్టుకు చెందిన ఏదేని ఒక అభ్యసన ఫలితంపై అభ్యాసం జరిగేలా చూడాలి. ఈ విధంగా ఒక వారంలో అన్ని సబ్జెక్టులు కవర్ అయ్యేలా చూడాలి.

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**అభ్యసన ఫలితం కోడ్ 508**: వివరాలు, సంఘటనల క్రమాన్ని గుర్తిస్తూ అంశాలను చదివి, అవగాహన చేసుకోగలుగుతారు.

## విషయసూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | కథ (పావురం - చీమ) | 3 |
| 2. | గేయం (దేశమును ....) | 4 |
| 3. | పోస్టర్ (రక్తదాన శిబిరం) | 5 |
| 4. | డైరీ (విజ్ఞాన-విహార యాత్ర) | 6 |
| 5. | కథ (మాట్లాడే చిలుక) | 7 |
| 6. | పోస్టర్ (పోలియో చుక్కలు) | 8 |
| 7. | పద్యం (మేడి పండు) | 9 |
| 8. | పట్టిక (మ్యూజియం) | 10 |
| 9. | వ్యాసం (చెరువు) | 11 |
| 10. | లేఖ (గోపి) | 12 |
| 11. | వ్యాసం (పింగళి వెంకయ్య) | 13 |
| 12. | కథనం (ఉగాది) | 14 |
| 13. | సంభాషణ (జంగయ్య-టీచర్) | 15 |
| 14. | పోస్టర్ (బడిబాట) | 16 |
| 15. | గేయం (పిల్లలం) | 17 |
| 16. | కథ (తెలివైన కొడుకు) | 18 |
| 17. | వ్యాసం (చెట్లు) | 19 |
| 18. | లేఖ (రమ్య) | 20 |
| 19. | చిత్రకథ (జింకపిల్ల) | 21 |
| 20. | కథ (కుందేలు తెలివి) | 22 |


SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

1. కింద ఇచ్చిన కథను చదువండి

## పావురం-చీమ

ఒక రోజున అడవిలో చిన్న చెరువులో ఒక చీమ పడిపోయింది. పాపం దానికి ఈత రాదు. ప్రక్కనే చెట్టు కొమ్మపై కూర్చున్న పావురం చీమను చూసి జాలిపడి దానిని కాపాడాలని ఒక ఆకును తెంపి చీమకు దగ్గరగా నీటిలో వేసింది. చీమ దాని పైకి ఎక్కి క్షేమంగా ఒడ్డుకు చేరుకుంది.

మరొక రోజు ఒక వేటగాడు చెట్టుపై కూర్చున్న పావురానికి తుపాకీ ఎక్కుపెట్టి చంపాలని గురి చూస్తున్నాడు. తనను ఆపదలో కాపాడిన పావురాన్ని చీమ ఎలాగైనా రక్షించాలనుకుంది. అది వెంటనే వేటగాడి కాలు మీద పుట్టుక్కున కుట్టింది. వేటగాడు బాధతో అరిచి తుపాకిని పక్కన పడేసి తన కాలును చూసుకోసాగాడు. వాడి అరుపుకు హడలిపోయి పావురం ఎగిరిపోయింది.

నీతి: ఆపదలో ఆదుకున్న వాడే నిజమైన మిత్రుడు.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) చెరువులో ..................... పడిపోయింది.
ఎ) కాకి బి) గ్రద్ద సి) పావురం డి) చీమ

2) నీటిలో పడిపోయిన చీమను చూసింది ఎవరు?
ఎ) కోతి బి) కొంగ సి) పావురం డి) కోకిల

3) చీమను రక్షించాలని పావురం నీటిలో...................వేసింది
ఎ) కొమ్మ బి) కాయ సి) పండు డి) ఆకు

4) పావురానికి తుపాకి గురి పెట్టింది ఎవరు?
ఎ) వేటగాడు బి) పశువుల కాపరి సి) రైతు డి) బాటసారి

5) చీమ వేటగాడి కాలిమీద కుట్టింది. ఈ వాక్యంలో క్రియా పదం ...................
ఎ) చీమ బి) వేటగాడు సి) కాలి మీద డి) కుట్టింది

**సమాధానాలు**

1. డి 2. సి 3. డి 4. ఎ 5. డి



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

**2. కింద ఇచ్చిన గేయం చదువండి.**

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వట్టి మాటలు కట్టి పెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

పాడిపంటలు పొంగి పొర్లే
దారిలో నువు పాటుపడవోయ్
తిండి కలిగితె కండ కలదోయ్
కండ కలవాడేను మనిషోయ్

సొంత లాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడుపడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్

**- గురజాడ అప్పారావు**

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) దేశాన్ని ప్రేమించడంతోపాటు .................. పెంచాలి.
ఎ) చెడును బి) మంచిని సి) ద్రోహాన్ని డి) పగను

2) పాడిపంటలు పొంగిపొర్లాలంటే.................
ఎ) మాట్లాడాలి బి) పాటలు పాడాలి
సి) మంచి కండ కల్గి ఉండాలి. డి) కష్టపడాలి

3) పొరుగు వాడికి తోడుపడాలంటే వదిలేయవలసింది ....................
ఎ) సొంత డబ్బు బి) సొంత పొలం సి) సొంత లాభం డి) సొంత వస్తువులు

4) కండ కలగాలంటే మనిషికి కావాల్సింది........................
ఎ) తిండి బి) నిద్ర సి) బట్టలు డి) డబ్బులు

5) పై గేయాన్ని రాసింది ఎవరు?
ఎ) టంగుటూరి ప్రకాశం పంతులు బి) గురజాడ రామారావు
సి) గురజాడ అప్పారావు డి) బసవరాజు అప్పారావు

**సమాధానాలు**

1. బి 2. డి 3. సి 4. ఎ 5. సి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**3. కింద ఇచ్చిన పోస్టర్‌ను చదువండి.**




**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) పై పోస్టరు ................. సంబంధించినది

ఎ) నేత్రదానానికి బి) రక్తదానానికి

సి) అవయవదానానికి డి) కిడ్నీ దానానికి

2) ఎన్ని సంవత్సరాల లోపు వారు రక్తదానం చేయవచ్చు

ఎ) 25 నుండి 55 సంవత్సరాల లోపు వారు

బి) 16 నుండి 50 సంవత్సరాలు లోపు వారు

సి) 18 నుండి 65 సంవత్సరాలు లోపు వారు

డి) 20 నుండి 70 సంవత్సరాలు లోపు వారు

3) ప్రపంచ రక్త దాన దినోత్సవం .................... జరుపుతారు

ఎ) మార్చి 8న బి) జనవరి 10న సి) మే 19న డి) జూన్ 14న

4) ఎన్ని నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు

ఎ) మూడు నెలలకు ఒకసారి బి) ఆరు నెలలకు ఒకసారి

సి) రెండు నెలలకు ఒకసారి డి) ఐదు నెలలకు ఒకసారి

5) 'రక్తదాన శిబిరము' ఎక్కడ జరుగుతుంది?

ఎ) హైదరాబాద్‌లో బి) కొత్తగూడెంలో

సి) నల్గొండలో డి) మేడ్చల్‌లో

**సమాధానాలు**

1. బి 2. సి 3. డి 4. ఎ 5. బి

SCERT TELANGANA



Downloaded from www.tsupdate.in

**4. కింద ఇచ్చిన డైరీ చదువండి.**

ఒక రోజు రమ తన డైరీలో ఈ విధంగా రాసుకుంది.

తేది: 20-02-2024

విజ్ఞాన విహారయాత్రలో భాగంగా మా పాఠశాల నుండి నాగార్జునసాగర్‌కు బయలుదేరాము. అక్కడ బస్సులో నుండి దిగుతుంటే చల్లటి గాలి ఒంటిని తాకి మనసు పులకరించింది. నాగార్జునసాగర్ ఆనకట్ట గురించి మా ఉపాధ్యాయులు చాలా చక్కగా వివరించారు. దీనిని కృష్ణా నది మీద నిర్మించారు. 1955 డిసెంబరు 10న మన మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారు శంకుస్థాపన చేశారు. ఈ ఆనకట్టను కానూరి లక్ష్మణరావు ఇంజనీరింగ్ నాయకత్వంలో నిర్మించారు. 4 ఆగస్టు 1967 న అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గారు కుడి ఎడమ గట్టు కాలువలకు నీటిని విడుదల చేశారు. నల్లగొండ, ప్రకాశం, ఖమ్మం, కృష్ణ మరియు గుంటూరు జిల్లాలకు సాగు, తాగు నీటిని అందిస్తుంది. ఈ నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని కూడా చేస్తారు. ఇది ఒక బహుళార్థ సాధక ప్రాజెక్టు. చక్కటి పర్యాటక ప్రాంతమని మా ఉపాధ్యాయులు చెప్పుంటే నా నోటు పుస్తకంలో రాసుకున్నాను.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) విజ్ఞాన విహారయాత్రలో భాగంగా విద్యార్థులు ఏ ప్రాంతాన్ని సందర్శించారు

ఎ) వేయి స్తంభాల గుడి　బి) గోల్కొండ కోట　సి) నాగార్జున సాగర్　డి) చార్మినార్

2) నాగార్జునసాగర్ ఆనకట్టకు ఎవరు శంకుస్థాపన చేశారు?

ఎ) ఇందిరాగాంధీ　బి) రాజీవ్ గాంధీ

సి) పీవీ నరసింహారావు　డి) జవహర్ లాల్ నెహ్రూ

3) నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణంలో ఇంజనీరింగ్ సేవలు అందించిన వారు

ఎ) మోక్షగుండం విశ్వేశ్వరయ్య　బి) కానూరి లక్ష్మణరావు

సి) సర్ ఆర్థర్ కాటన్　డి) అగస్త్య

4) ఈ ఆనకట్టను ఏ నది మీద నిర్మించారు

ఎ) గోదావరి నది　బి) కృష్ణానది　సి) కావేరి నది　డి) గంగానది

5) పై అంశం ఏ ప్రక్రియకు చెందింది?

ఎ) డైరీ　బి) కవిత　సి) గేయం　డి) కథ

**సమాధానాలు**

1. సి　2. డి　3. బి　4. బి　5. ఎ



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

**5. కింద ఇచ్చిన కథను చదువండి.**

వెంకటప్ప ఒకసారి తిరునాళ్ళకు పోయాడు. ఆ తిరునాళ్ళలో ఒకతను చిలుకలను అమ్ముతూ ఉంటే, అతని దగ్గరకు పోయి ఒక చిలుకను చూపించి "దీని ఖరీదు ఎంత?" అని అడిగాడు. అతను "రెండు వేలు" అని చెప్పాడు. "ఏమిటీ ఈ చిలుక ఖరీదు రెండువేలా!" అన్నాడు వెంకటప్ప.

అతను నవ్వి "ఇది మామూలు చిలుక కాదు. మాటలాడే చిలుక. కావాలంటే దీని ఖరీదు రెండు వేలు అవునో కాదో దానినే అడుగు" అన్నాడు. వెంకటప్ప వెంటనే చిలుక దగ్గరికి పోయి "నీ ఖరీదు రెండువేలా?" అని అడిగాడు. వెంటనే ఆ చిలుక "అవును కదా" అన్నది. వెంకటప్ప సంబరంగా దాన్ని కొనుక్కొని ఇంటికి తీసుకొని పోయాడు. కానీ..... ఆ చిలుక ఏం అడిగినా "అవును కదా" అనే ఒక్క మాట తప్పితే వేరే మాట పలకడం లేదు. దాంతో వెంకటప్పకు జరిగిన మోసం తెలిసిపోయింది. 'ఛీ.... ఛీ... నేను ఎంతటి తెలివి తక్కువ వెధవను.... అందుకే మోసపోయాను' అన్నాడు.

వెంటనే ఆ చిలుక "అవును కదా"అన్నది.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) తిరునాళ్ళలో ఏమి అమ్ముతున్నారు?

ఎ) కోకిలలు　బి) చిలుకలు　సి) హంసలు　డి) గోరింకలు

2) చిలుక ఖరీదు ................

ఎ) మూడు వేలు　బి) ఐదు వేలు　సి) రెండు వేలు　డి) నాలుగు వేలు

3) చిలుక నేర్చుకున్న మాటలు

ఎ) కాదు కదా　బి) అవును కదా　సి) కాదు కాదు　డి) అవును అవును

4) 'వెంకటప్పకు జరిగిన మోసం తెలిసింది'. ఈ వాక్యంలో 'నామవాచక' పదం................

ఎ) మోసం　బి) వెంకటప్ప　సి) తెలిసింది　డి) జరిగిన

5) 'తిరునాళ్ళు' అనగా

ఎ) పండుగ　బి) ఊరేగింపు　సి) పెళ్లి　డి) జాతర

**సమాధానాలు**

1. బి　2. సి　3. బి　4. బి　5. డి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**6. కింద ఇచ్చిన పోస్టర్ చూడండి.**




**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) ఈ పోస్టరు దేని గురించి తెలియజేస్తుంది?

ఎ) రకరకాల వ్యాధి నిరోధక టీకాల గురించి  బి) కంటి ఆపరేషన్ల గురించి

సి) పోలియో చుక్కల గురించి  డి) చిన్న పిల్లల గుండె ఆపరేషన్ల గురించి

2) ఎన్ని సంవత్సరాల పిల్లలకి పోలియో చుక్కలు వేస్తారు?

ఎ) 5 నుండి 10  బి) 0 నుండి 5  సి) 11 నుండి 15  డి) 15 నుండి 20

3) పై పోస్టర్ ప్రకారము పోలియో చుక్కల కార్యక్రమం ఏ తేదీన జరుగుతుంది?

ఎ) జనవరి 15, 2024  బి) మే 10, 2024  సి) ఏప్రిల్ 5, 2024  డి) మార్చి 3, 2024

4) పోస్టర్ ఆధారంగా అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం ఏది?

ఎ) పోలియో చుక్కలు వేయించడం  బి) టీకా వేయించడం

సి) వాక్సిన్ వేయించడం  డి) టానిక్ తాగించడం

5) ఈ పోస్టరు జారీ చేసిన వారు ......................

ఎ) విద్యా మంత్రిత్వ శాఖ  బి) ఆరోగ్య మంత్రిత్వ శాఖ

సి) ఆర్థిక మంత్రిత్వ శాఖ  డి) మహిళా శిశు సంక్షేమ శాఖ

**సమాధానాలు**

1. సి  2. బి  3. డి  4. ఎ  5. బి



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

**7. కింద ఇచ్చిన పద్యం చదువండి.**

మేడిపండు చూడ మేలిమై యుండును
పొట్ట విప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింక మీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ

**- వేమన**

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) మేడిపండు చూడటానికి ఎలా ఉంటుంది.

ఎ) కలిమిగా బి) బలిమిగా సి) మేలిమిగా డి) గరుకుగా

2. మేడిపండు పొట్ట విప్పి చూస్తే ............ ఉంటాయి.

ఎ) ఆకులు బి) చిగుర్లు సి) పురుగులు డి) పూలు

3) పిరికివాడు పైకి .............. ఉంటాడు

ఎ) వింతగా బి) భయంగా సి) పిరికిగా డి) బింకంగా

4) ఈ పద్యం రాసిన కవి ..............

ఎ) పోతన బి) వేమన సి) బద్దెన డి) నన్నయ

5) పిరికివాడిని దేనితో పోల్చారు?

ఎ) పురుగు బి) మేడిపండు సి) మేలిమి డి) మది

**సమాధానాలు**

1. సి 2. సి 3. డి 4. బి 5. బి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**8. కింద ఇచ్చిన పట్టిక చదువండి.**

| | |
|---|---|
| సాలార్‌జంగ్ మ్యూజియంలోని వస్తువులు సేకరించినవారు | మీర్ యూసుఫ్ అలీఖాన్ |
| సాలార్‌జంగ్ మ్యూజియం ప్రారంభించిన తేది | 1951 డిసెంబర్ 16 |
| మ్యూజియంను జాతీయ సంగ్రహాలయంగా గుర్తించినవారు | భారత పార్లమెంటు |
| మ్యూజియంలో రెబెక్క శిల్పం చెక్కిన శిల్పి వివరాలు | జి.బి. బెన్‌జోని |
| రెండు రూపాల చెక్క శిల్పం పాత్రల పేర్లు | మెఫిస్టో ఫిలిప్స్ మార్గరిట్టా |

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. సాలార్‌జంగ్ మ్యూజియంను జాతీయ సంగ్రహాలయంగా గుర్తించినవారు ........................
   ఎ)భారత రాష్ట్రపతి                బి) భారత ప్రధానమంత్రి
   సి) భారత పార్లమెంటు                డి) భారత సుప్రీంకోర్టు
2. జి.బి. బెన్‌జోని అనే శిల్పి చెక్కిన శిల్పం పేరు ........................
   ఎ) పాలరాతి శిల్పం                బి) రెబెక్క శిల్పం
   సి) ఏనుగు దంతం శిల్పం                డి) సీతారాముల శిల్పం
3. సాలార్‌జంగ్ మ్యూజియం ప్రారంభించిన తేది ........................
   ఎ) 1953 మార్చి 8                బి) 1952 నవంబరు 3
   సి) 1951 జనవరి 10                డి) 1951 డిసెంబరు 16
4. మ్యూజియంలోని వస్తువులు సేకరించినవారు ........................
   ఎ) మీర్ యూసుఫ్ అలీఖాన్                బి) నాసిర్‌జంగ్ మీర్ అహ్మద్
   సి) నిజాం అలీ ఖాన్ అసఫ్ ఝా                డి) మీర్ అక్బర్ అలీ ఖాన్
5 సాలార్‌జంగ్ మ్యూజియం ........................ నగరంలో ఉంది.
   ఎ) బెంగళూరు        బి) హైదరాబాద్        సి) ఢిల్లీ        డి) ముంబై

**సమాధానాలు**

**1.** సి    **2.** బి    **3.** డి    **4.** బి    **5.** బి



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

**9. కింద ఇచ్చిన పేరాను చదువండి.**

ఊరి చెరువు ఊరి ప్రజలందరికీ ఎన్నో అవసరాలు తీరుస్తుంది. రాజులు తవ్వించిన చెరువులున్నాయి. గ్రామ ప్రజలు కష్టపడి తవ్వుకున్న చెరువులున్నాయి. చెరువుల్లో రెండు రకాలు ఉంటాయి. అవి మంచినీటి చెరువు మరియు ఊర చెరువు. మంచి నీటి చెరువులోని నీళ్ళను తాగుతారు. పంటలు పండిస్తారు. ఊర చెరువులోని నీళ్ళతో పశువులను కడుగుతారు. బట్టలు ఉతుకుతారు. చుట్టుపక్కల బావులలో, బోర్లలో చెరువుల వల్లనే నీళ్ళు పెరుగుతాయి. చెరువుకో అలుగు ఉంటుంది. నీళ్ళతో చెరువు బాగా నిండినప్పుడు ఈ అలుగునుండే నీళ్ళు ఎగిరి దుంకుతాయి.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. అందరి అవసరాలు తీర్చేది .....................

   ఎ) బోరు  బి) బావి  సి) చెరువు  డి) కట్ట

2. చెరువులు ..................... రకాలు.

   ఎ) ఆరు  బి) మూడు  సి) రెండు  డి) నాలుగు

3. మంచినీటి చెరువు నీళ్ళను .......................

   ఎ) తాగుతారు  బి) పశువులను కడుగుతారు

   సి) పార పోస్తారు  డి) మురుగునీటి కాల్వలోకి పంపుతారు

4. నీళ్ళు బాగా నిండినప్పుడు ఎక్కడ నుండి నీళ్ళు దుంకి పారుతాయి.

   ఎ) అలల  బి) అలుగు  సి) ఊరు  డి) మడుగు

5. చెరువులు లేకపోతే...

   ఎ) చుట్టుపక్కల బావులు, బోర్లలో నీళ్ళు తగ్గిపోతాయి  బి) పెద్దగా ఏ ప్రభావమూ ఉండదు

   సి) నదులు నిండవు  డి) చెట్లు పెరగవు

**సమాధానాలు**

1. సి  2. సి  3. ఎ  4. బి  5. ఎ

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**10. కింద ఇచ్చిన లేఖ చదువండి.**

దేవరకొండ,

15-05-2024.

ప్రియమైన గోపీ,

బాగున్నావా? నేను బాగానే ఉన్నాను. ఎండాకాలం సెలవుల్లో ఏం చేస్తున్నావు? నేను ఇక్కడ మా అమ్మతో చెస్ ఆడుతున్నాను. నాన్నతో కలిసి షటిల్ ఆడుతున్నాను. అక్కతో కలిసి క్యారంబోర్డు ఆడుతున్నాను. ఉదయం పూట మరియు సాయంత్రం తాతయ్యతో కలిసి వాకింగ్ వెళ్లి వస్తున్నాను. ప్రతిరోజు రెండు గంటల పాటు చిన్న కథల పుస్తకాలు చదువుతున్నాను. మా గల్లీ దోస్తులతో కలిసి క్రికెట్, కబడ్డీ ఆటలు ఆడుతున్నాను. ఇవన్నీ ఎందుకు ఆడుతున్నానో తెలుసా..!, ఆటలాడితే ఆరోగ్యం బాగుంటుందని మా నాన్న చెప్పాడు. నేను బాగా ఆడుతున్నందుకే నాకు చాలా బలం వచ్చింది. నువ్వు కూడా ఇట్లాగే ఆడు. మీ వాళ్ళందరినీ అడిగానని చెప్పు.

ఇట్లు

నీ స్నేహితుడు,

రవి.

చిరునామా

గోపి,

తండ్రి పేరు: చెన్నయ్య,

ఇంటి నెంబర్ 6-3-9,

పరిగి,

రంగారెడ్డి జిల్లా - 500013

1) క్రికెట్, కబడ్డీ ఆటలను రవి .................. ఆడుతున్నాడు?

ఎ) అక్కతో బి) తాతయ్యతో సి) దోస్తులతో డి) నాన్నతో

2) లేఖ .................. చేరాలి?

ఎ) గోపికి బి) రవికి సి) అమ్మకి డి) అక్కకి

3) అక్కతో కలిసి రవి ఆడుతున్న ఆట ..................

ఎ) షటిల్ బి) క్యారంబోర్డు సి) కబడ్డీ డి) క్రికెట్

4) దేవరకొండ నుండి లేఖ రాసినవారు ..................

ఎ) గోపి బి) తాత సి) నాన్న డి) రవి

5) ఆటలాడితే మనకు .................. వస్తుందని రవి అన్నాడు.

ఎ) డబ్బు బి) ఆయాసం సి) బలం డి) నీరసం

**సమాధానాలు**

1. సి 2. ఎ 3. బి 4. డి 5. సి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**11. కింద ఇచ్చిన వ్యాసం చదువండి.**

మన దేశమంతా ఎగురవేస్తున్న మూడు రంగుల జెండాను తయారు చేసింది పింగళి వెంకయ్య. ఈయన మన తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లాలోని నడిగూడెంలో 1876 ఆగస్టు 2న జన్మించారు. 19 సంవత్సరాల వయసు ఉన్నప్పుడే భారత సైన్యంలో చేరి దక్షిణాఫ్రికాకు వెళ్ళారు. అక్కడ బోయర్ యుద్ధంలో పాల్గొని వచ్చారు. గాంధీజీ సలహా మేరకు మన దేశానికి జాతీయ పతాకాన్ని తయారు చేశారు. మొదట ఈ జెండాలో చరఖా ఉండేది. ఆ తరువాత భారత ప్రభుత్వం చిహ్నమైన అశోక చక్రాన్ని చేర్చారు. జీవించి ఉన్నంత కాలం దేశం గురించే ఆలోచించిన పింగళి వెంకయ్య గారు 1963 జూలై 4న మరణించారు.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. జాతీయ జెండాను తయారు చేసింది .........................
   ఎ) రఘుపతి వెంకయ్య బి) వెంకయ్య నాయుడు
   సి) పింగళి వెంకయ్య డి) వేముల వెంకయ్య
2. మన జాతీయ జెండాలో ఎన్ని రంగులు ఉంటాయి?
   ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఆరు
3. పింగళి వెంకయ్య ఎప్పుడు జన్మించారు?
   ఎ) 1876 ఆగస్టు 12 బి) 1876 ఆగస్టు 22 సి) 1876 ఆగస్టు 6 డి) 1876 ఆగస్టు 2
4. భారత ప్రభుత్వ చిహ్నంగా జాతీయ జెండాలో ఏమి చేర్చారు?
   ఎ) సుదర్శన చక్రం బి) అశోక చక్రం సి) భూ చక్రం డి) విష్ణు చక్రం
5. 1. పింగళి వెంకయ్య 1876, ఆగస్టు 2న జన్మించారు.
   2. భారత సైన్యంలో చేరి దక్షిణాఫ్రికా వెళ్ళారు.
   3. జాతీయ జెండాలో చరఖా ఉండేది.
   4. తరువాత జాతీయ జెండాలో చరఖాకు బదులుగా అశోకచక్రాన్ని చేర్చారు.
   సంఘటనా క్రమాన్ని అనుసరించి క్రింది వాటిలో సరియైనది ఏది?
   ఎ) 1, 3, 2, 4 బి) 1, 2, 3, 4 సి) 1, 3, 4, 2 డి) 1, 4, 2, 3

**సమాధానాలు**

1. సి 2. బి 3. డి 4. బి 5. బి



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

**12. కింద ఇచ్చిన కథనం చదువండి.**

ఆరోజు ఉగాది పండుగ. ఇల్లంతా సందడి సందడిగా ఉంది. ఇంట్లో వాళ్లంతా లేచి ఎవరి పనుల్లో వారున్నారు. తాతయ్య మరియు బబ్లు వేప పువ్వు తేవడం కోసం బయటికి వెళ్లారు. "ఉగాది పచ్చడిలో ఎన్ని రుచులు ఉంటాయి తాతయ్యా?" "ఒరేయ్ బబ్లూ! ఆరు రుచులుంటాయిరా! తీపి, చేదు, వగరు, పులుపు, కారం, ఉప్పు. తీపికి బెల్లం, చేదుకు వేప పూత, వగరుకు మామిడి, పులుపు కోసం చింతపండు, ఇంకా ఉప్పు, కారం వాడుతారురా!".

" అన్ని బాగున్నాయి తాతయ్యా! కానీ ఈ చేదు ఒకటి తీసేసి చేస్తే బాగుండు".

"అది కాదురా బబ్లూ! అన్నీ ఉండాల్సిందే! ఒక్కొక్క దానికి ఒక్కో ప్రత్యేకత, ఆరోగ్య రహస్యం దాగుంది."

"తాతయ్యా! చైత్రమాసం, వసంత ఋతువు అని ఎక్కువగా వినపడుతుంది ఎందుకు?"

"ఒరే! మనకు తెలుగు మాసాలు పన్నెండు ఉన్నాయి. ఆరు ఋతువులు ఉన్నాయి. ఉగాది పండుగ చైత్రమాసంతోను, వసంత ఋతువుతోను ప్రారంభమవుతుంది."

"సరే తాతయ్యా! వేప చెట్టు దగ్గరికి వచ్చేసాం!"

"ఒరేయ్ బబ్లూ! జాగ్రత్తగా వేప పువ్వు తెంపుదాం రా!"

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. తాతయ్య, బబ్లు ఇంటి నుండి దేనికోసం వెళ్లారు?
   ఎ) మామిడి  బి) చింతపండు  సి) కొబ్బరి  డి) వేప పువ్వు
2. ఉగాది పచ్చడిలో ఎన్ని రుచులు ఉంటాయి?
   ఎ) 2  బి) 4  సి) 5  డి) 6
3. ఉగాది పచ్చడిలో తీపి కోసం దీనిని వాడుతారు?
   ఎ) జీలకర్ర  బి) బెల్లం  సి) ఉప్పు  డి) మామిడి
4. 'ఎక్కువగా వినపడుతుంది' వాక్యంలో గీత గీసిన పదానికి వ్యతిరేక పదం ఏమిటి?
   ఎ) చాలా  బి) తక్కువగా  సి) అందరినీ  డి) గట్టిగా
5. ఋతువులు ఎన్ని?
   ఎ) 3  బి) 9  సి) 12  డి) 6

**సమాధానాలు**

1. డి  2. డి  3. బి  4. బి  5. డి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**13. కింద ఇచ్చిన సంభాషణ చదువండి.**

టీచర్: జంగయ్యా! మీ మహేశ్‌ని బాయికాడికి, బర్ల కాడికి తీసుక పోతున్నవట?
జంగయ్య: అవును టీచరమ్మ! ఊర్లోని చిన్న, చిన్న పోరగాళ్ళంతా కూలి నాలికి పోయి పైసలు తెస్తుంటే బడేందమ్మ!
టీచర్: ఇప్పుడొచ్చే పైసలు చూడకు జంగయ్య! మీ మహేశ్ చాలా తెలివైన విద్యార్థి. ఒక్కొక్క తరగతి చదువుకుంటూ మరింత తెలివి సంపాదించాలంటే రోజూ బడికి రావాలి.
జంగయ్య : పెద్దోడు బాగానే సదువుతుండు టీచరమ్మ, బాయికాడ, బర్లకాడ పనిని మా చిన్నోడు బాగా చేస్తడు. అందుకని బడికి, నేను అప్పుడప్పుడు పంపుతా.
టీచర్: అట్లా కాదు జంగయ్యా! బడికి రోజూ పంపు. మహేశ్ భవిష్యత్తు బాగుంటుంది. మంచి విద్యావంతుడై పెద్దయ్యాక ఉద్యోగం సాధించి,మీ అందరినీ బాగా చూసుకుంటాడు.
జంగయ్య: అట్లనా టీచరమ్మ! సరే ఐతే, బాయికాడ, బర్ల కాడ పనిని నేను ఎట్లన్నా చూసుకుంటా గాని, మహేశ్‌ని రోజూ బడికి పంపుతానమ్మ.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పై సంభాషణ ………………. మధ్య జరిగింది.
   ఎ) మహేశ్‌కు టీచర్‌కు   బి) టీచర్‌కు జంగయ్యకు
   సి) జంగయ్యకు మహేశ్‌కు   డి) టీచర్‌కు పెద్దోడికి
2. బాగా తెలివైన విద్యార్థి ……………….
   ఎ) మహేశ్   బి) జంగయ్య   సి) టీచర్   డి) ఎవరూ కాదు
3. మహేశ్‌ని రోజూ బడికి పంపమన్నది ……………….
   ఎ) జంగయ్య   బి) పెద్దోడు   సి) టీచర్   డి) గ్రామ సర్పంచ్
4) ఈ సంభాషణలో పెద్దోడు అంటే ……………….
   ఎ) జంగయ్య వాళ్ళ అన్నయ్య   బి) జంగయ్య కుటుంబంలో పెద్దవాడు
   సి) మహేశ్‌కు తమ్ముడు   డి) జంగయ్య పెద్దకొడుకు
5) "బాయికాడ పనులు నేనే చూస్కుంట" అని అన్నది ……………….
   ఎ) జంగయ్య   బి) టీచర్   సి) మహేశ్   డి) పెద్దోడు

**సమాధానాలు**

1. బి   2. ఎ   3. సి   4. డి   5. ఎ



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

**14. కింద ఇచిన పోసర్ చదువండి.**




**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) పై పోస్టర్ ప్రకారం బడిబాట ఏ తేదీన ప్రారంభమవుతుంది?

ఎ) 03-01-2022 బి) 03-06-2024 సి) 03-06-2022 డి) 30-06-2022)

2) బడిబాట కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రముఖ వ్యక్తి పేరు పెట్టింది.

ఎ) కొండా లక్ష్మణ్ బాపూజీ బి) కాళోజీ నారాయణరావు

సి) దాశరథి డి) ప్రొఫెసర్ జయశంకర్

3) ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు ఎన్ని జతల యూనిఫామ్స్ ఇస్తారు?

ఎ) 4 జతలు బి) 5 జతలు సి) 2 జతలు డి) 3 జతలు

4) ఈ పోస్టర్ ప్రకారం తెలంగాణలోని పాఠశాలల్లో ఏ మీడియంలో కూడా విద్యాబోధన జరుగుతుంది?

ఎ) తెలుగు మీడియం బి) ఉర్దూ మీడియం సి) తమిళ మీడియం డి) ఇంగ్లీష్ మీడియం

5) ఈ పోస్టర్ ముఖ్య ఉద్దేశం ఏమిటి?

ఎ) పిల్లలందరికీ టీకాలు వేయించడం

బి) బడీడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించటం

సి) బడీడు పిల్లల్ని ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో చేర్పించటం

డి) పిల్లలను బడి మాన్పించటం

**సమాధానాలు**

1. సి 2. డి 3. సి 4. డి 5.బి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**15. కింద ఇచ్చిన గేయం చదువండి.**

పిల్లలం మేము పిల్లలం
ఆటపాటల ఆనందిస్తాం
అల్లరి చేస్తూ సంతోషిస్తాం
పెద్దలను మేము అలరిస్తాం
కబడ్డీ ఆటను ఆడేస్తాం
శరీర శక్తిని పెంచేస్తాం
నాయకత్వం సులువుగా వహిస్తాం
గెలుపు ఓటమి సమమంటాం
చదరంగంలో పోటీ పడతాం
ఏకాగ్రతను ఏకం చేస్తాం
మానసిక ఒత్తిడి జయిస్తాం
పరీక్షలన్నీ పాస్ అయిపోతాం
గోలీల తోటి వచ్చేస్తాం
గురి చూసి కొట్టుట నేర్చేస్తాం
ఓడిపోయినా బాధపడం
మళ్లీ గెలుపన్న ధీమాకు వస్తాం
ఇలాంటివెన్నో ఆటలాడేస్తాం
శారీరకంగా దృఢమవుతాం
మానసికంగా బలమవుతాం
మౌఖికంగా కోయిలలవుతాం

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) పిల్లలు అల్లరి చేస్తూ ............... పొందుతారు.
ఎ) బాధను బి) సంతోషాన్ని సి) విచారాన్ని డి) దుఃఖాన్ని

2) శరీర శక్తిని పెంచుటకు పిల్లలు ఆడే ఆట
ఎ) అష్టాచమ్మా బి) చదరంగం సి) క్యారం బోర్డు డి) కబడ్డీ

3) ఏకాగ్రతను సాధించడానికి పిల్లలు ఆడే ఆట
ఎ) క్రికెట్ బి) కబడ్డీ సి) చదరంగం డి) ఖో– ఖో



SCERT, TELANGANA
Downloaded from www.tsupdate.in

4) 'గురి చూసి కొట్టడం' పిల్లలు ఏ ఆట ద్వారా నేర్చుకుంటారు

ఎ) అంత్యాక్షరి బి) గోలీల ఆట సి) దాగుడుమూతలు డి) కోతికొమ్మచ్చి

5) శారీరకంగా, మానసికంగా బలపడడానికి పిల్లలకు ఏం కావాలి?

ఎ) ఆటలు బి) మాటలు సి) నాయకత్వ లక్షణాలు డి) పైవన్నీ

**సమాధానాలు**

1. బి 2. డి 3. సి 4. బి 5. డి

**16. కింద ఇచ్చిన కథ చదువండి.**

## తెలివైన కొడుకు

ఒక ఊరిలో రామయ్య అనే ధనవంతుడు ఉండేవాడు. అతనికి ఒక పెద్ద దుకాణం ఉండేది.

ఆ రామయ్యకు ఇద్దరు కొడుకులు.

రామయ్య చూపు మందగించడంతో తన దుకాణాన్ని ఇద్దరు కొడుకులలో తెలివైన వాడికి అప్పగించాలని అనుకున్నాడు. కొడుకులు ఇద్దరినీ పిలిచి చెరొక వంద రూపాయలు ఇచ్చి "మీలో ఎవరైతే ఈ వంద రూపాయలతో మన ఇల్లు నింపుతారో వాళ్ల చేతిలో మన దుకాణాన్ని పెడుతాను" అన్నాడు.

పెద్ద కొడుకు ఆ వంద రూపాయలతో గడ్డి కొన్నాడు. ఆ గడ్డిని ఇంటి నిండా వేశాడు. అయినా గదిలో అక్కడక్కడ ఖాళీ కనబడింది.

చిన్న కొడుకు అయిదు రూపాయలతో ఒక కొవ్వొత్తిని కొని చీకటిపడగానే దీపాలన్నీ తీసేసి కొవ్వొత్తి వెలిగించాడు. అంతే ఇల్లంతా వెలుగుతో నిండిపోయింది.

రామయ్య చిన్న కొడుకు తెలివిని మెచ్చుకొని వాడికే దుకాణాన్ని అప్పగించాడు.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) రామయ్య ........................

ఎ) పేదవాడు బి) ధనవంతుడు సి) రైతు డి) ఉద్యోగి

2) రామయ్య తన కొడుకులలో పరిశీలించాలని అనుకున్నది.....................

ఎ) పొదుపును బి) మంచితనాన్ని సి) తెలివిని డి) ఐక్యమత్యాన్ని

3) 'కొడుకులిద్దరికీ చెరొక..........................రూపాయలు చేతికి ఇచ్చాడు

ఎ) రెండు వందలు బి) నాలుగు వందలు సి) వంద డి) ఐదు వందలు

4) పెద్దకొడుకు ఇల్లు నింపడానికి కొన్నది.................

ఎ) కట్టెలు బి) గడ్డి సి) బట్టలు డి) బియ్యం



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

5) చిన్న కొడుకు తెలివికి ఏమి దక్కింది?

ఎ) డబ్బులు　　బి) పుస్తకాలు　　సి) బహుమతి　　డి) దుకాణం

**సమాధానాలు**

1. బి)　　2. సి)　　3. సి)　　4. బి)　　5. డి)

**17. కింద ఇచ్చిన పేరాను చదువండి.**

చెట్లు మనకు చల్లని నీడనిస్తాయి. మనం వదిలిన చెడుగాలిని పీల్చుకుని మంచి గాలిని అందిస్తాయి. చెట్ల వలన ప్రకృతి పచ్చగా ఉంటుంది. ఎక్కువ మంది కొంచెం దూరానికి కూడా బైకులు, కార్లు వాడుతున్నారు. అందువల్ల చెడుగాలి బాగా పెరుగుతుంది. ఆ చెడు గాలి వలన మన ఆరోగ్యం త్వరగా పాడవుతుంది. ఇంకా ఫ్యాక్టరీలు కూడా పెరుగుతున్నాయి. ఆ ఫ్యాక్టరీలు నిర్లక్ష్యంగా వదిలివేసే కలుషిత గాలి, నీరు వల్ల కూడా మన ఆరోగ్యం పాడవుతుంది. మనమంతా ఈ ప్రమాదం నుండి బయట పడాలంటే చెట్ల లాభాలు తెలుసుకోవాలి. ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులుగా చెట్లను ఇవ్వాలి. పుట్టినరోజు బహుమతులుగా కూడా మొక్కలను ఇవ్వడం అలవాటు చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ పండుగలకు, ప్రత్యేక రోజులలో తప్పకుండా మొక్క నాటాలి. ఎన్నో రకాలుగా ఉపయోగపడే చెట్లు లేకపోతే మనం ఎవరమూ బతుకలేము. కాబట్టి మనమందరం మారాల్సిన అవసరం ఉంది.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. చెట్లు మనకు ................... అందిస్తాయి?

ఎ) చెడు గాలి　　బి) మంచి గాలిని

సి) చెడు మరియు మంచి గాలిని　　డి) ఏ గాలినీ అందించవు

2. కొంచెం దూరమే వెళ్ళాల్సినపుడు ................... వెళ్ళడం ఉత్తమం

ఎ. బైకులపై　　బి. కార్ల ద్వారా　　సి. కాలి నడకన　　డి. ఆటోల ద్వారా

3. పుట్టినరోజు బహుమతిగా ................... ఇవ్వడం అలవాటు చేసుకోవాలి.

ఎ) మొక్క　　బి) చాక్లెట్　　సి) పెన్ను　　డి) పెన్సిల్

4. కంపెనీల వ్యర్థాల వలన మన ఆరోగ్యం ...................

ఎ) బాగవుతుంది　　బి) ఏ మార్పు ఉండదు　　సి) చెప్పలేము　　డి) పాడవుతుంది

5. చెట్లు లేకపోతే ఎవరమూ బతుకము. పై వాక్యానికి సరియైన ప్రశ్న ...................

ఎ. చెట్లు లేకపోతే ఏమి జరుగుతుంది?　　బి. చెట్లు ఏ రంగులో ఉంటాయి?

సి. 'ఎవరమూ బతకం' అంటే అర్థం ఏమిటి?　　డి. చెట్లు ఎవరిపై ఆధారపడతాయి?

**సమాధానాలు**

1.బి　　2.సి　　3.ఎ　　4. డి　　5. ఎ



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

**18. కింద ఇచ్చిన లేఖ చదువండి.**

బొమ్మలరామారం,
24-05-2024.

ప్రియమైన రమ్యా!

బాగున్నావా. నేను బాగానే ఉన్నాను. ఎండాకాలం సెలవుల్లో ఏం చేస్తున్నావ్? నేను మా అమ్మా నాన్నలతో కలిసి నిన్న వరంగల్‌కి వెళ్లాను. దారిలో కొలనుపాక చూసాము. అక్కడ రాళ్ళపై అక్షరాలు చెక్కబడి ఉన్నాయి. వాటిని శాసనాలు అంటారట. అక్కడే ఉన్న జైన ఆలయం చూసి వరంగల్‌కి వెళ్ళాము. ముందుగా వేయి స్తంభాల గుడి చూసాము. తర్వాత భద్రకాళి గుడి చూసాము. సాయంత్రం కాకతీయ కళా తోరణాలు చూసాము. అవి నాలుగు దిక్కులా చాలా ఎత్తులో ఉన్నవి. ఇంకా లెక్కలేనన్ని పెద్ద పెద్ద శిల్పాలున్నాయి. అక్కడ చెరువులో నీళ్ళలో తేలుతున్న ఇటుకను చూసాము. చీకటి పడింది. అక్కడికి చాలా మంది చేరుకున్నారు. ఏడు గంటలకు సౌండ్ అండ్ లైట్ షో వేసారు. గంట సేపు హాయిగా చూసాము. వరంగల్‌లో కాకతీయ రాజులు చేసిన సేవ గురించి నాకు చాలా బాగా అర్థమైంది. నువ్వు కూడా చూసిరా. మీ అమ్మా నాన్నలకు నా నమస్కారాలు.

నీ ప్రియమైన స్నేహితురాలు,
పావని.

**చిరునామా**

రమ్య
తండ్రి పేరు: రాములు,
పిట్టంపల్లి గ్రామం,
చిట్యాల మండలం,
నల్లగొండ జిల్లా 508114.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. లేఖ రాసింది ఎవరు?
   ఎ) రమ్య  బి) అమ్మ  సి) పావని  డి) నాన్న
2. వరంగల్ వెళ్ళే దారిలో ఏమి చూసారు?
   ఎ) కొలను పాక  బి) ఏటి పాక  సి) రేపాక  డి) గంటె పాక
3. వరంగల్‌లో ముందుగా ఏం చూశారు?
   ఎ) వంద స్తంభాల గుడి  బి) భద్రకాళి గుడి
   సి) శివుని గుడి  డి) వేయి స్తంభాల గుడి



SCERT, TELANGANA
Downloaded from www.tsupdate.in

4. సౌండ్ అండ్ లైట్ షో ఎన్ని గంటలకు వేసారు?

ఎ) ఐదు గంటలకు  బి) ఏడు గంటలకు  సి) రెండు గంటలకు  డి) మూడు గంటలకు



5. లేఖ ఎవరికి చేరాలి?

ఎ) పావనికి  బి) నాన్నకి  సి) రమ్యకి  డి) అమ్మకి

**సమాధానాలు**

1. సి)  2. ఎ)  3. డి)  4. బి)  5. సి)

**19. కింద ఇచ్చిన చిత్రకథ చదువండి.**

(తల్లిజింక) నుండి తప్పిపోయిన (జింకపిల్ల) చాలా భయపడుతూ అటూ ఇటూ తిరుగుతోంది. దానికి ఏమీ తోచడం లేదు. ఉరుములు, మెరుపులు, పిడుగులతో వర్షం కురుస్తుంది. చిన్నగా నడుస్తూ జామచెట్టు కిందకి చేరింది (జింకపిల్ల). ఆ జామచెట్టు పైనున్న (రామచిలుక) దగ్గర్లో పెద్ద మర్రిచెట్టు ఉన్నదని అక్కడికి వెళ్ళమని చెప్పింది. మర్రి చెట్టు దగ్గరికి వెళ్ళింది (జింకపిల్ల). ఆ మర్రి చెట్టు కింద ఉన్న పెద్దగుంటను చూసి వెనక్కు మళ్ళింది. ఎదురుగా (నక్క) వస్తున్నది. ఏమయ్యింది (జింకపిల్లా)! నీ (తల్లిజింక) లేదా? అని అడిగింది. (తల్లిజింక) కనబడట్లేదని కండ్లనిండా నీళ్ళు తెచ్చుకొని చెప్పింది. అప్పుడు (నక్క) ఎక్కడికైనా వెళ్ళు, కాని ఆ వేప చెట్టు కిందికి వెళ్ళకు, అక్కడ (పెద్దపులి) ఉన్నదని భయపెట్టి వెళ్ళిపోయింది. మర్రిచెట్టు పైనుండి అంతా చూసిన (కాకి) కిందకి వచ్చి (జింకపిల్ల)తో ఆ వేప చెట్టు కింద (పెద్దపులి) లేదు, (నక్క) మాటలు నమ్మకు అని చెప్పింది. వేపచెట్టు వైపు వెళ్దామని అనుకుంటున్న (జింకపిల్ల)కి (తల్లిజింక) ఎదురైంది.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. తల్లిజింక నుండి తప్పి పోయింది ఏవరు ?

ఎ)రామచిలుక  బి) నక్క  సి) పెద్దపులి  డి) జింక పిల్ల



SCERT TELANGANA

Downloaded from www.tsupdate.in

2. జింకపిల్లను మర్రిచెట్టు కిందకి వెళ్ళమన్నది ఎవరు?

ఎ) నక్క    బి) తల్లిజింక    సి) కాకి    డి) రామచిలుక

3. రామచిలుక ఏ చెట్టుపై ఉన్నది?

ఎ) జామచెట్టు    బి) మర్రిచెట్టు    సి) వేపచెట్టు    డి) మామిడి చెట్టు

4. నక్క వేపచెట్టు కింద ఏముందని భయపెట్టింది?

ఎ) సింహం    బి) పెద్దపులి    సి) ఎలుగుబంటి    డి) చిరుత

5. జింకపిల్లకు నిజంగా సాయపడింది ఎవరు?

ఎ) కాకి    బి) నక్క    సి) పులి    డి) జింక

**సమాధానాలు**

1. డి)    2. డి)    3. ఎ)    4. బి)    5. ఎ)

**20. కింద ఇచ్చిన కథను చదువండి.**

## కుందేలు తెలివి

ఒక అడవిలో ఒక కుందేలు ఉండేది. అది చాలా తెలివైనది. ఒకరోజు ఆహారం కోసం వెదుకుతూ ఒక గుహలోకి పోయింది. ఆ గుహలో ఒక సింహం ఉంది. అది కుందేలుకు తెలియదు. సింహం లోపలికి వచ్చిన కుందేలును పట్టుకుంది. కుందేలు కొంచెం కూడా భయపడకుండా “మహారాజా! నేను చాలా చిన్నదాన్ని. నా మాంసం మీకు ఒక పక్కకు కూడా రాదు. గుహ వెనక ఒక పెద్ద జింక గడ్డి తింటా ఉంది. అదైతే మీకు ఏకంగా నాలుగు రోజులు సరిపోతుంది” అంది.

ఆ మాట వింటానే సింహానికి నోరూరుంది. కుందేలును విడిచిపెట్టి పరిగెత్తుకుంటూ గుహ వెనుకకు చేరింది. అక్కడ ఏ జింకా లేదు.“అమ్మ దొంగా నాకే అబద్ధం చెప్తావా” అంటూ గుహ లోపలికి పరిగెత్తుకుంటూ వచ్చింది. ఇంకెక్కడి కుందేలు..... సింహం గుహ వెనుకకు పోయిన వెంటనే అది ముందు నుంచి సర్రున పారిపోయింది. ‘ఆశపడి నోటికి చిక్కిన ఆహారాన్ని వదిలేసుకుంటినే’ అని సింహం బాధ పడింది.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1) కుందేలు చాలా ...................

ఎ) అమాయకమైనది    బి) తెలివైనది    సి) మూర్ఖురాలు    డి) భయస్తురాలు

2) కుందేలు వెళ్లిన గుహలో ...................ఉంది

ఎ) పులి    బి) ఎలుగుబంటి    సి) సింహం    డి) చిరుత పులి



SCERT, TELANGANA
Downloaded from www.tsupdate.in

3) జింక మాంసం సింహానికి ఎన్ని రోజులు సరిపోతుందని కుందేలు చెప్పింది

ఎ) మూడు రోజులు బి) ఆరు రోజులు సి) ఎనిమిది రోజులు డి) నాలుగు రోజులు

4) జింక గడ్డి ఎక్కడ మేస్తుందని కుందేలు చెప్పింది.

ఎ) గుహ లోపల బి) గుహ వెనుక సి) గుహ ముందు డి) గుహ పక్కన

5) ఈ కథలోని నీతి ఏమిటి?

ఎ) అపాయాన్ని ఉపాయంతో తప్పించుకోవాలి

బి) చిన్న జంతువులను నమ్మరాదు

సి) పెద్ద జంతువులను సులభంగా మోసం చేయవచ్చు

డి) ఆపదలో ఎవరో ఒకరు సహాయం చేస్తారు

**సమాధానాలు**

1. బి) 2. సి) 3. డి) 4. బి) 5. ఎ)

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

# DEVELOPMENT TEAM

**శ్రీ జి. రమేష్,** సంచాలకులు, రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్

**ప్రొఫెసర్. తహసీన్ సుల్తానా,** పాఠ్యప్రణాళిక మరియు పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్

**డా॥. ఉప్పల పద్మ,** స్కూల్ అసిస్టెంట్, తెలుగు, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్

**యాసిన్ ముహమ్మద్** స్కూల్ అసిస్టెంట్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్

**మండల స్వామి,** స్కూల్ అసిస్టెంట్, తెలుగు, జి.ప.ఉ.పాఠశాల, వెల్వర్తి, యాదాద్రి, భువనగిరి

**కాశిమల్ల నాగయ్య** స్కూల్ అసిస్టెంట్, తెలుగు, జి.ప.ఉ.పాఠశాల, కొప్పోలు, కేతెపల్లి, నల్లగొండ

**గాజుల రవీందర్,** స్కూల్ అసిస్టెంట్, తెలుగు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సప్తగిరి కాలనీ, కరీంనగర్

**అవుసుల భానుప్రకాశ్,** స్కూల్ అసిస్టెంట్, తెలుగు, జి.ప.ఉ.పా. లాల్ గడి మలక్‌పేట, మేడ్చల్ మల్కాజిగిరీ

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in